జిల్లాలో ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ల కొరత లేదు

-జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారిణి తనూజ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలో ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి కొరతలేదని పక్కదారిపట్టిస్తే కఠినచర్యలు తప్పవని జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారిణి తనూజ హెచ్చరించారు. శనివారం ఆమె మాట్లాడుతూ గ్యాస్ డీలర్లు రోజువారీగా ఎల్‌పిజి సిలిండర్ల కోసం ఇండెంట్ పెడుతున్నారని ఆయిల్ కంపెనీల నుంచి గ్యాస్ సిలిండర్లు రోజువారీగా డీలర్లకు సరఫరా అవుతున్నాయని తెలిపారు. ప్రజలు ఆందోళనతో ఎక్కువ సంఖ్యలో గ్యాస్ బుకింగ్స్ చేసుకోవడంతో సిలిండర్ల డెలివరీకి కొంచెం ఎక్కువసమయం పడుతుందన్నారు. జిల్లాలో ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ల కొరత ఉందని అపోహలకు గురికాకుండా ప్రజలు సహకరించాలన్నారు. మధ్యాహ్నభోజన పాఠశాలలు, అంగన్‌వాడీకేంద్రాలు, హాస్టల్స్, హాస్పిటల్స్, గురుకులాలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందిలేకుండా మొదటి ప్రాధాన్యత క్రమంలో సిలిండర్లు సరఫరా చేయాలని గ్యాస్‌డీలర్లను ఆదేశించినట్లు వివరించారు. సిలిండర్ల పంపిణీలో ఎలాంటికొరత లేదని, ప్రజలు ఆందోళనచెందాల్సిన అవసరం లేదని, సిలిండర్ల సరఫరాలో ఎటువంటి సమస్యలు, లేదా ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబరు 7995050809కు ఫోన్ చేయాలని వివరించారు.

చేపలవేటకు వెళ్లి యువకుడు మృతి..

పెద్దశంకరంపేట, మార్చి 14, ప్రభాతవార్త

మండలపరిధిలోని జూకల్‌గ్రామానికిచెందిన మత్స్యకారుడు ప్రమాదవశాత్తు నిజాంసాగర్ బ్యాక్‌వాటర్లో పడి మృతిచెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జూకల్‌గ్రామానికిచెందిన బేస్త బేతయ్యకు ముగ్గురుకుమారులు, ఒకకుమార్తె ఉన్నారు. ఇందులో రెండవ కుమారుడు బేస్త లక్ష్మణ్(25) రోజుమాదిరిగానే చేపలవేటకోసం నిజాంసాగర్ బ్యాక్‌వాటర్ పరిధిలోని ఎల్లమ్మరాళ్లపాయప్రాంతానికి తెప్పలసహాయంతో శుక్రవారంసాయంత్రం తనసోదరులు బేస్త సంగమేశ్వర్, బేస్త దత్తులతోకలిసివెళ్లాడు. లక్ష్మణ్ కనిపించకపోవడంతో అన్నదమ్ములు లక్ష్మణ్ ప్రమాదవశాత్తు నీటిలోమునిగిపోయాడేమోనన్న విషయాన్ని ఫోన్‌ద్వారా కుటుంబసభ్యులకు తెలిపారు. కుటుంబీకులు ఈతగాళ్లసహాయంతో వెతికినా ఫలితంలేకపోయింది. శనివారం నీటిలో అతడిమృతదేహం లభ్యమైంది. చేపలవేటకు ఉపయోగించేవల అతడికి చిక్కుకొనిపోవడంతో ఊపిరాడకమృతిచెందినట్లు భావిస్తున్నారు. మృతుడితండ్రి ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకుల దృశ్యం

మనోహరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:

మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌కుచెందిన కాంగ్రెస్ సీనియర్‌నాయకులు మద్దూరి నాగరాజు గౌడ్, కాళ్లకల్ గ్రామకమిటీ అధ్యక్షులు జొన్నొడి రంగాచారీలు హైదరాబాద్‌లో ఆరోగ్యశాఖామంత్రి దామోదర్ రాజనర్సింహను తన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కోసం కలిసి మాట్లాడడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

సంగారెడ్డి, మార్చి 14, ప్రభాతవార్త:

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధంచేసిన ఘటనకు నిరసనగా సంగారెడ్డిలో ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను కాంగ్రెస్‌నేతలు దగ్ధంచేశారు. శనివారం పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద టిపిసిసి వర్కింగ్‌ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఈనిరసన కార్యక్రమం జరిగింది. తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను తగులబెట్టడాన్ని ఖండిస్తూ, కాంగ్రెస్ కార్యకర్తలు మోడీ దిష్టిబొమ్మను దగ్ధంచేశారు. ఈసందర్భంగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నంచేయగా కాంగ్రెస్ కార్యకర్తలు, పోలీసుల మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. ఈసందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ దేశంలో గ్యాస్‌కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అదే అంశంపై రాహుల్‌గాంధీ పార్లమెంట్ బయట నిరసన వ్యక్తంచేశారని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడినందుకు దిష్టిబొమ్మలు దగ్ధంచేయ డం సరికాదని ఆయన విమర్శించారు.

మోడీ దిష్టిబొమ్మ దగ్ధంచేస్తున్న జగ్గారెడ్డి

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి దామోదర్

ఇఫ్తార్ విందులో మంత్రికి పండ్లు తినిపిస్తున్న మైనార్టీ నాయకులు

జోగిపేట, మార్చి 14, ప్రభాతవార్త:

జోగిపేటలో శనివారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లిం మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఉపావాస దీక్ష విరమించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహకు, నాయకులకు ముస్లిం మతపెద్దలు, పండ్లు తినిపించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మంత్రి ఆశీస్సులు ఎల్లపుడూ తమకు ఉండాలని కోరారు. ప్రతి సంవత్సరంలాగా మంత్రి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ పాండు, తహసీల్దారు మధుకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్.క్రిష్ణారెడ్డి, వైస్‌చైర్మన్ ఆకుల సత్యనారాయణ(చిట్టిబాబు), మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

హోటళ్లపై మెరుపుదాడులు.. 6 డొమెస్టిక్ సిలిండర్లు స్వాధీనం..

రామాయంపేటలో అక్రమంగా వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్‌లను పట్టుకున్న పోలీసులు

రామాయంపేట, మార్చి 14, ప్రభాతవార్త:

రామాయంపేట మండలకేంద్రంలో ఉన్న కొన్ని హోటళ్లపై అధికారులు మెరుపుదాడులు నిర్వహించారు. అక్రమంగా వినియోగిస్తున్న డొమెస్టిక్ గ్యాస్‌సిలిండర్లపై అధికారులు తనిఖీలు నిర్వహించి 6సిలిండర్లను స్వాధీనంచేసుకున్నారు. శనివారం నిర్వహించిన ఈతనిఖీల్లో రామాయంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరాజాగౌడ్, సబ్‌ఇన్‌స్పెక్టర్ బాలరాజులు పాల్గొని హోటళ్లలో ఉపయోగిస్తున్న గ్యాస్‌సిలిండర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వాణిజ్య అవసరాలకు అనుమతి లేకుండా ఉపయోగిస్తున్న ఆరు డొమెస్టిక్ గ్యాస్‌సిలిండర్లు పట్టుబడ్డాయి. అధికారులు స్వాధీనం చేసుకున్న సిలిండర్లపై సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. దీనికిసంబంధించిన 6ఎ నివేదికను సకాలంలో సమర్పిస్తామని అధికారులు తెలిపారు. హోటల్ నిర్వాహకులు గ్యాస్ వినియోగంలో నిబంధనలు పాటించాలని, లేకపోతే కఠినచర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

క్రీడాపాఠశాల ప్రవేశాలకు మండలస్థాయి ఎంపికలు

సిద్దిపేట అర్బన్, మార్చి 14, ప్రభాతవార్త:

రాష్ట్రప్రభుత్వ క్రీడాపాఠశాలలో ప్రవేశాలకోసం సిద్దిపేట రూరల్ మండలస్థాయి ఎంపికలు ఈనెల 17న ఉదయం 9 గంటలకు చింతమడకల కెవిఆర్‌ఎస్ జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి కొత్త రాజిరెడ్డి తెలిపారు. ఎంపికలో పాల్గొనే విద్యార్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఫామ్, బోనఫైడ్, ఆధార్ కార్డు, లాస్ట్ ఇయర్ ప్రోగ్రెస్ రిపోర్టు, పుట్టిన, కుల ధృవపత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోస్ 5, తీసుకునిరావాలన్నారు. ఎంపిక విధానం ఎత్తు, బరువు, ఫ్లెక్సిబిలిటీ, వర్టికల్ జంప్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 30 మీటర్ల ఫ్లయింగ్, స్టార్ట్, 10+6 షటిల్ రన్, 800 మీటర్ల పరుగు అంశాలలో పోటీలు నిర్వహించి ప్రతిభగల వారిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపికచేస్తామని మండల విద్యాధికారి కొత్త రాజిరెడ్డి తెలిపారు. పూర్తి వివరాలకు 9440478436, 9704061543 నంబర్లను సంప్రతించాలన్నారు.

జిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమైన టెన్త్ పరీక్షలు

-పరీక్షాకేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలో టెన్త్ పరీక్షలు శనివారం ప్రశాంతమైన వాతావరణంలో ప్రారంభమైనాయి. మొదటి రోజు రెగ్యులర్ విద్యార్థులు 15332మంది విద్యార్థులకు గానూ 15318మంది హాజరుకాగా, 14మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాలేదు. ముగ్గురు ప్రైవేటు విద్యార్థులకుగానూ ఇద్దరు హాజరుకాగా, ఒకరు పరీక్షకు హాజరుకాలేదు. పరీక్షాకేంద్రాలవద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలుచేయడంతో పాటు పరీక్షాకేంద్రాలకు 500మీటర్ల దూరంలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసివేయించారు.

పరీక్షాకేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్...

సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని రంగధాంపల్లి, నంగునూర్‌మండలం రాజగోపాల్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. ఆయా పరీక్షాకేంద్రాలలో పరీక్ష జరుగుతున్న తీరు విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. ఎలాంటి మాస్‌కాపీయింగ్ జరగకుండా చూడాలని ఆదేశించారు. పరీక్షాకేంద్రాలవద్ద 144సెక్షన్ అమలుచేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రశాంతవంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా విధులునిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్లను ఆదేశించారు.

మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించిన కలెక్టర్...

నంగునూర్, మార్చి 14, ప్రభాతవార్త:

మండలపరిధిలోని నర్మెటగ్రామంలోగల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి శనివారం ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్నభోజనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కామన్ డైట్‌మెనూ తప్పనిసరిగా పాటించాలని, వండిన ప్రతివంట రుచికరంగా విద్యార్థులకు అందించాలన్నారు. విద్యార్థుల హాజరు ప్రకారం వంటసరుకులు అందించాలన్నారు. భోజనం, వసతి, చదువు విషయాల్లో రాజీపడొద్దని విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా చూసుకోవాలని ఎస్ఓను ఆదేశించారు.

మొక్కల పెంపకం పరిశీలన...

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా కలెక్టర్ హైమావతి మండల పరిధిలోని నర్మెట గ్రామంలో గల పల్లె ప్రకృతివన నర్సరీలో మొక్కల పెంపకం ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నర్సరీ నిర్వహణ పనులు, వీధికుక్కల సర్వే, వాక్సినేషన్ ప్రక్రియపై ఆరాతీశారు. వేసవికాలందృష్ట్యా మొక్కలకు నీరు అందించాలన్నారు. నర్సరీలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వచ్చేసీజన్‌కు సరిపడా మొక్కలు పెంచాలన్నారు. గ్రామంలో నాటిన ప్రతిమొక్క పెరిగేలా చూడాలని పంచాయతీ కార్యదర్శి, సిబ్బందిని ఆదేశించారు.

రంగధాంపల్లిలో టెన్త్ పరీక్ష తీరును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

ప్రభుత్వ భూముల్లో బహుళ అంతస్థుల భవనాలు..?

-కోట్ల విలువైన భూమిలో యథేచ్ఛగా అపార్ట్‌మెంట్ నిర్మాణాలు..!!

ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు

సంగారెడ్డి/ అమీన్‌పూర్, మార్చి 14, ప్రభాతవార్త:

ప్రభుత్వ భూములకు రక్షణ కరువైంది. సామాన్యుడు గజం స్థలం ఆక్రమిస్తే జరిమానాలు విధించే అధికారులు, కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తి కళ్లముందే కబ్జాకు గురవుతున్నా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వభూమిలో అక్రమంగా వెలుస్తున్న అపార్ట్‌మెంట్లనిర్మాణం ఇప్పుడు స్థానికంగా పెనుదుమారం రేపుతోంది.

ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం...

ఈ భూఆక్రమణపై స్థానిక రాజకీయనాయకులు గత కొంత కాలంగా పోరాటం చేస్తూనే ఉన్నారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నర్సింహాగౌడ్, మాజీ కౌన్సిలర్, బిజెపి నాయకులు ఎడ్ల రమేష్, బిజెపి సీనియర్ నాయకులు ఆదెల్లి రవీందర్, నందారం రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోకల శ్రీనివాస్, సత్యనారాయణ స్థానికులు పలుమార్లు జిల్లా కలెక్టరును కలిసి ఫిర్యాదుచేశారు. ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, క్షేత్ర స్థాయిలో ఎటువంటిచర్యలు తీసుకోకపోవడం గమ నార్హం. ఎంఆర్వో కార్యాలయం నుండి కలెక్టరేట్‌వరకు తిరిగినా ఫలితంలేకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మేము ఇక్కడే పుట్టి, పెరిగాము. మా తాతలకాలం నుండి ఏది ప్రభుత్వభూమి, ఏది ప్రైవేటుభూమి అనే హద్దులు మాకు స్పష్టంగా తెలుసు. ఇంత జరుగుతున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని స్థానికనాయకులు మీడియా ముఖంగా ప్రశ్నిస్తున్నారు.

ఎంతమంది ఫిర్యాదులు చేసినా, నిరసనలు తెలిపినా నిర్మాణపనులు మాత్రం నిరాటంకంగా, మూడుపువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతున్నాయి. దీని వెనుక అనేక అనుమానాలు స్థానికంగా బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత కలిగిన అధికారులే కళ్లు మూసుకుంటే, ఇక సామాన్యులకు దిక్కెవరని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

పారదర్శకత నిరూపించుకోవాలి...

ప్రభుత్వభూమి అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే విచారణ జరిపి నిర్మాణాలను నిలిపివేయాలని, బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్‌చేస్తున్నారు. అధికారులు తమ పారదర్శకతను నిరూపించుకోకపోతే ఆందోళనలను ఉధృతంచేస్తామని నాయకులు హెచ్చరిస్తున్నారు.

డ్వాక్రా మహిళాసభ్యుల బాహాబాహీ

-కర్రలతో పరస్పర దాడులు
-ఐదుగురికి గాయాలు
-ఒకరి పరిస్థితి విషమం

జోగిపేట, మార్చి 14, ప్రభాతవార్త:

పొదుపుసంఘం సభ్యులు తీసుకున్న రుణండబ్బులు చెల్లించటం లేదంటూ గ్రూపులోని మిగతా మహిళాసభ్యులు ఓ మహిళను నిలదీయటంతో, అదికాస్తా వివాదంగామారి కర్రలతో దాడిచేసుకున్న సంఘటన జోగిపేటలో శనివారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జోగిపేటలోని పంచముఖ హనుమాన్ మందిరం సమీపంలో లక్ష్మీనరసింహస్వామి పొదుపుసంఘానికి సంబంధించిన మహిళలు బ్యాంకులో రుణంతీసుకున్నారు. ఆ రుణాన్ని సంఘంలో పదిమంది సభ్యులుండగా, ఆరుమంది తీసుకున్నారు. ఇందులో ఓ మహిళాసభ్యురాలు రూ.25వేలు చెల్లించటం లేదని మిగతాసభ్యులు నిలదీశారు. దీంతో ఆ మహిళ తాను తీసుకున్న రుణాన్నిచెల్లించానని వారితో వాగ్వాదానికి దిగింది. కావాలంటే గుడి ఎక్కి అయినా చెబుతానంటూ సమీపంలోని పంచముఖి హనుమాన్ మందిరం వద్దకు చేరుకున్నారు. అక్కడకు చేరుకున్న తరువాత బ్యాంకుకువెళ్తే అన్నీ తెలుస్తాయి కదా అని టేకు సాయమ్మ అనే మహిళ, మిగతా మహిళా సభ్యులకు సూచించినప్పటికీ వినకుండా చిన్నపాటి గొడవను పెద్దదిగా చేసుకున్నారు. దీంతో మాటామాటా పెరిగి గొడవకు దారితీసింది. ఈ పరిస్థితుల్లో పక్కనే ఉన్న కర్రలను తీసుకుని టేకు సాయమ్మ, టేకు అనితలపై వెంకమ్మ, లక్ష్మి, వడ్డె సంతోష, మల్లీశ్వరిలు విచక్షణారహితంగా దాడిచేశారు. దీంతో వాళ్లకు సంబంధించినవారుకూడా వీళ్లపై దాడికిదిగారు. దీంతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసులకు సమాచారం ఇవ్వగా, సంఘటనాస్థలానికి పోలీసులు చేరుకుని, గొడవకు సంబంధించిన విషయమై ఆరాతీసి, గాయపడిన మహిళలను జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో మొత్తం ఆరుమంది గాయాలపాలవగా, టేకు సాయమ్మ పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రథమచికిత్స చేసిన అనంతరం సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. మిగతావారికి మామూలుగా చికిత్సచేసి పంపారు. ఈ సంఘటనకు సంబంధించి టేకు అనిత, వెంకమ్మలు జోగిపేట పోలీస్‌స్టేషన్‌లో ఒకరిపై ఫిర్యాదుచేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

దాడిలో తీవ్రంగా గాయపడిన టేకు సాయమ్మ

అటు తండ్రి మృతదేహం.. ఇటు పరీక్షలు

-పుట్టెడు దుఃఖంతో తనయుడు

పదోతరగతి పరీక్షకు హాజరైన విద్యార్థి

శివంపేట, మార్చి 14, ప్రభాతవార్త:

ఇంటి వద్ద తండ్రి మృతదేహం, పుట్టెడు దుఃఖంతో పదవ తరగతి పరీక్షలకు వెళ్లిన కొడుకు ఘటన శివంపేట మండలంలోని పాంబండగ్రామంలో చోటుచేసుకుంది. మండలంలోని పాంబండగ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు(46) గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామంలో బంధువుల దశదినకర్మకు భార్యతోవెళ్లి తిరిగివస్తుండగా ఉసిరికపల్లి కొట్టాలవద్ద బైకు అదుపుతప్పి కిందపడి, నాగరాజు అక్కడికక్కడే మృతిచెందాడు. భార్య అంజమ్మకు గాయాలుకాగా, చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. శనివారం నాగరాజు అంత్యక్రియలు జరుగుతుండగా నాగరాజు రెండోకొడుకు ధనుష్ తూప్రాన్‌లోని పరీక్షాకేంద్రానికి పరీక్షలురాసేందుకు దుఃఖంతో వెళ్లాల్సి వచ్చింది. ధనుష్ పరీక్ష రాసివచ్చిన అనంతరం పాంబండ గ్రామంలో తండ్రి అంత్యక్రియలను మొదలుపెట్టారు. నాగరాజు మృతితో గ్రామంలో తీవ్రవిషాదం చోటుచేసుకుంది.

వెండికోలులో 15 ట్రాక్టర్ల ఇసుక చోరీ

-ముగ్గురిపై కేసు నమోదు

చౌటకూరు, మార్చి 14, ప్రభాతవార్త:

మండలపరిధిలోని వెండికోలులో రెవిన్యూ అధికారులు సీజ్‌చేసిన ఇసుక నిల్వలను దోచుకుపోయిన ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ఈ నెల 11న గ్రామశివారులోని మంజీరానది ఒడ్డున 40 ట్రాక్టర్‌ల ఇసుకనిల్వలను మైనింగ్, రెవిన్యూశాఖ అధికారులు సీజ్ చేసిన విషయం పాఠకులకు విదితమే. మూడు రోజుల్లో సీజ్ చేసిన ఇసుకను వేలం వేస్తామని అధికారులు ప్రకటించగా ఈ నెల అర్ధరాత్రి సీజ్‌చేసిన ఇసుకనిల్వల నుంచి గ్రామానికి చెందిన బేగరి సాయి, నీరుడి మహేష్, జోగినింగి రాజేశ్‌లు ఎత్తుకుపోయినట్లు రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రమోద్‌కుమార్ పుల్‌కల్ పోలీసులకు ఫిర్యాదుచేయడంతో పుల్‌కల్ పోలీసులు కేసు నమోదుచేశారు. ఇసుకను ఎత్తుకుపోయిన ముగ్గురిపై బిఎన్ఎస్ 2023 చట్టంప్రకారం కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు. చౌటకూరు మండలంలోని ఆయాగ్రామాల గుండా ప్రవహిస్తున్న మంజీరానది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠినచర్యలు తీసుకుంటామని తహసీల్దార్ నామాల కిష్టయ్య హెచ్చరించారు. ప్రకృతి వనరులను దోపిడీచేయడం చట్టరీత్యా నేరమన్నారు. అక్రమంగా ఇసుకను నిల్వచేస్తే తమకు సమాచారం అందించాలని తహసీల్దార్ మండల ప్రజలకు సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

జహీరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:

అతివేగంగా వాహనాన్ని తోలుతూ రోడ్డు ప్రమాదానికి గురై, వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మండలంలోని మల్చెల్మ గ్రామ రహదారిపై చోటుచేసుకుంది. జహీరాబాద్ రూరల్ ఎస్ఐ ఎం కాశీనాథ్ కథనం ప్రకారం.. కర్ణాటకరాష్ట్రం బీదర్‌తాలుకా పరిధిలోని కర్కనెల్లిగ్రామానికి చెందిన బుడగ జంగం చంద్రప్ప(45) ద్విచక్ర వాహనం (కెఎ39వి4496)పై స్వగ్రామం నుంచి జహీరాబాద్‌కు వస్తుండగా మార్గంమధ్యలో మల్చెల్మతండా శివారులో అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుతున్న వాహనం ఆదుపుతప్పి రోడ్డు పక్కనగల విద్యుత్‌స్తంభానికి ఢీకొనడంతో చంద్రప్ప తీవ్రగాయాలకు గురైన విషయం తెలుసుకున్న 108 వాహనంలో జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా విధుల్లో ఉన్న డాక్టర్, చంద్రప్పను పరిశీలించి అప్పటికే అతను చనిపోయినట్లు ధృవీకరించారన్నారు. మృతుడి భార్య సంకోలే జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ కాశీనాథ్ వివరించారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

గజ్వేల్ టౌన్, మార్చి 14, ప్రభాతవార్త:

మర్కుక్ మండలపరిధిలోని చేబర్తిగ్రామానికిచెందిన నీరుడి జహంగీర్‌బాబు విద్యుత్‌శాఖలో బిల్ కలెక్టర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లిగ్రామంలో విధులు నిర్వహిస్తున్న బాబు విద్యుత్ స్తంభంపైన షాక్ రావడంతో కిందపడ్డాడు. అక్కడే ఉన్న స్థానికులు వెంటనే అతన్ని గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అప్పటికే అతను మృతి చెందినట్లు తెలిపారు. బాబు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాబు కుటుంబాన్ని విద్యుత్‌శాఖ అధికారులు ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

వృద్ధాప్యంలో కన్నతండ్రిని వేధిస్తున్న కొడుకులు

-కేసు నమోదుచేసిన పోలీసులు

వృద్ధులతో మాట్లాడుతున్న పోలీసు అధికారులు

చిన్నకోడూరు, మార్చి 14, ప్రభాతవార్త:

ఆస్తి రాసిచ్చిన తర్వాత కన్నతండ్రిని తల్లిని పట్టించుకోకుండా కనీసం తిండిపెట్టకుండా వేధిస్తున్న ఇద్దరు కొడుకులపై చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదుచేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలపరిధిలోని గంగాపూర్‌కు చెందిన కొండి నారాయణరెడ్డి(94)కి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్దకుమారుడు రాజిరెడ్డి సిద్దిపేటలో వ్యాపారంచేస్తుండగా చిన్నకుమారుడు పరమేశ్వర్‌రెడ్డి గంగాపూర్‌లోనే వ్యవసాయం చేస్తున్నాడు. నారాయణరెడ్డి తనకున్న 7ఎకరాల భూమిని ఇద్దరు కొడుకులకు సమానంగా రిజిస్ట్రేషన్‌చేసి ఇచ్చారు. వయస్సు పైబడడంతో తమను చూసుకుంటారని ఆస్తిని అప్పగించగా, కొడుకులు మాటమార్చారు. తమను ఒకపాత ఇంట్లో ఉంచి కనీససౌకర్యాలు కల్పించకుండా, సరిగా తిండికూడా పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని నారాయణరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఎదురుతిరిగి ప్రశ్నిస్తే బూతుమాటలు తిడుతూ చంపుతామని బెదిరిస్తున్నారని ఆయన పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ విషయం తెలుసుకున్న సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను, చిన్నకోడూరు ఎస్ఐ చంద్రమోహన్ మానవత్వంతో స్పందించారు. బాధితుడు పోలీసుస్టేషన్‌కు రాలేని స్థితిలో ఉన్నందున అధికారులే నేరుగా నారాయణరెడ్డి ఇంటికి వెళ్లి ఫిర్యాదును స్వీకరించారు. నిస్సహాయస్థితిలో ఉన్న వృద్ధులను వేధించడం చట్టరీత్యా నేరమని, బాధ్యులైన ఇద్దరు కొడుకులపై కేసు నమోదుచేయడం జరిగిందని తెలిపారు. చట్టరీత్యా తగినచర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.

మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగము చేసుకోండి

వైద్యాధికారిణి

కొందుర్గు, మార్చి 14, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా ఈనెల 17వ తేదీన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిర్వహిస్తున్న మెగా హెల్త్ క్యాంపును ఉమ్మడి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రభుత్వ వైద్యాధికారిని అమృత జోసఫ్ కోరారు. ఈ శిబిరానికి గైనకాలజిస్ట్, ఆర్థోపెడిక్, డెంటిస్ట్, పీడి యాడిషన్. (చిన్నపిల్లల వైద్యులు), జనరల్ ఫిజీషియన్ డాక్టర్ల బృందం పాల్గొని ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని డాక్టర్ వివరించారు. ఉమ్మడి మండలాల ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యుల సభ్యులు, అంగన్వాడి ఆశ వర్కర్లు, సర్పంచులు పంచాయతీ సభ్యులు ప్రజలను చైతన్యపరిచి శిబిరానికి వచ్చేలా ప్రోత్సహించాలని ఆమె కోరారు. ఉమ్మడి మండలాల ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ వైద్య సేవల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని, ప్రభుత్వ ఆశయానికి అండగా నిలవాలని ఆమె కోరారు. వైద్య శిబిరానికి వచ్చే ప్రతి ఒక్కరు తమ ఆధార్ కార్డు తీసుకుని రావాలని ఆమె కోరారు.

రైతు భరోసా నిధులు ఎప్పుడు వేస్తారు ?

సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

జిల్లెడు చౌదరిగూడ,మార్చి 14,(ప్రభాతవార్త): తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా నిధులు ఎప్పుడు విడుదల చేస్తారో చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. శనివారం జిల్లేడు చౌదరిగుడా మండల జర్నల్ కౌన్సిల్ సమావేశం సలీం ఫంక్షన్ హాల్ లాల్‌పహాడ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నేడు రైతు భరోసా ఒక ధఫ పెండింగ్ ఉన్నాయి. మరో ధఫ నిధులు కూడా విడుదల చేయలేకపోయిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అమెరికా ఇజ్రాయిల్ ఇరాక్‌పై యుద్ధం చేస్తూ దాని ఎఫెక్ట్ భారత్‌పై కూడా పడవద్దని అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం అసమర్థన పాలనవల్ల గ్యాస్ కొరతలు మూలంగా అనేక రెస్టారెంట్లు హాస్టల్లు మూత పడుతున్నాయని ఆయన విమర్శించారు. భారత్ స్వతంత్ర దేశమని డెమోక్రటిక్ దేశమని ఒకరి దగ్గర మోకరిల్లాల్సిన పరిస్థితి లేదని ఇంధన దేశాలలో మనమే నేరుగా ఇంధనం కొనుగోలు చేయొచ్చని కానీ అలాంటి పరిస్థితి మోడీ బిజెపి ప్రభుత్వానికి లేదని ఆయన మండిపడ్డారు. అమెరికా ఇజ్రాయిల్ దగ్గర క్రూడ్ ఆయిల్ ఇప్పించమని మోకరిల్లడం అంటే భారత దేశ సార బహుమత్వాన్ని పరాయి దేశాల ముందల తాకట్టు పెట్టడమే అవుతుందని తెలిపారు. వెంటనే గ్యాస్ ధరలను తగ్గించి పేద ప్రజల ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని ఆయన తెలిసారు. అమెరికా ఇజ్రాయిల్ మురుకత్తపు ఆలోచనలు విడనాడాలని వెంటనే యుద్ధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16వ తేదిన జాతీయ పార్టీ పిలుపుమేరకు అన్ని మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్ధుల జంగయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి , సురేష్ వీరేష్ గోపాల్ బాలకృష్ణయ్య సిల్కమ్మ సందమ్మ బుచ్చమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శాసనమండలిలో కార్యాలయాన్ని ప్రారంభించిన పట్నం మహేందర్‌రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 14, ప్రభాతవార్త: పున:నిర్మించిన తెలంగాణ శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి కార్యా లయాన్ని ఆయన ప్రారంభించారు. శని వారం సాయంత్రం మహెం దర్‌రెడ్డి, సతీమణి పట్నం సునితారెడ్డి, కుమారు డు రినిష్‌రెడ్డితో కలిసి మండలి కార్యదర్శి నర్సింహ చార్యులు వేదపండితులు పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆయన తన ప్రధాన చాంబర్‌లో ఆసీనులయ్యారు. ఈ సందర్భంగాసెక్రటరి నర్సింహచార్యులు చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డికి బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యాలయ సిబ్బంది పేషిలో పూజలు నిర్వహించారు. అధికారులు ఉపేందర్‌రెడ్డి, సుధాకర్, చీఫ్ మార్షల్ సంజీవరెడ్డి, పిఎస్ ప్రకాష్, అడిషనల్ పిఎస్ నాగిరెడ్డి, పిఆర్ఓ మల్లారెడ్డి, పీఏలు బాలు, రాజు, రాజేందర్‌రెడ్డి, వంశి తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వచనం తీసుకుంటున్న మహెందర్‌రెడ్డి దంపతులు

మొక్కలను నాటేందుకు స్థలాలను గుర్తించాలి

రంగారెడ్డి జిల్లా పరిషత్ సిఈఒ, నోడల్ అధికారి కృష్ణారెడ్డి

కడ్తాల్, మార్చి 14, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంత ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ సిఈఒ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో ఉన్న నర్సరీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిఈఒ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మొక్కలను నాటేందుకు ఇప్పటినుంచి స్థలాలను గుర్తించాలని ఆయన సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొనాలని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్రామ ప్రజలు సహకరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, మండల

అధికారులు, గ్రామ సర్పంచ్ ప్రేమ జవహర్ లాల్ నాయక్, ఉపసర్పంచ్ హీరా సింగ్, మండలాధికారు లు గ్రామ పంచాయతీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రామలింగేశ్వరస్వామి రథోత్సవం

పెద్దఎత్తున్న పాల్గొన్న భక్తులు

కుల్కచర్ల,మార్చి 14, ప్రభాతవార్త: మండల పరిధిలోని పాంబంపాండ రామలింగేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా శనివారం తెల్లవారుజామున రథోత్సవం వైభవంగా నిర్వ హించారు.భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామి వారిని దర్శించు కునేందుకు వివిధ ప్రాంతల నుండి తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ పూజారులు రామలింగేశ్వరస్వామికి అభిషేకం, అలంకరణ, మహ మంగళహరతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఒ బాలనర్సయ్య, ఆలయ ఛైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి,సర్పంచ్ మడుగు శ్రీనివాస్, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ఆయా గ్రామాల భక్తులు తదితరులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

తూంకుంటలో ప్రభుత్వం రంజాన్ దుస్తుల పంపిణీ

..మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి

శామీర్‌పేట, మార్చి 14, ప్రభాతవార్త: రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లీంల కోసం రాష్ట్ర ప్రభుత్వ అందజేసిన రంజాన్ తోఫా దుస్తులను మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. శనివారం శామీర్‌పేట మండలంలోని తూంకుంటలోని మజీద్ వద్ద రంజాన్‌ను పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లీం సోదర,సోదరీమణులకు దుస్తులను ఆయన పంపిణీ చేశారు. స్థానిక మజీద్ వద్ద ఆ మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి గౌస్‌బాబా ఆధ్వర్యంలో రంజాన్ తోఫా దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. దీనిలో జైపాల్‌రెడ్డితో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజనాల శ్రీధర్‌రెడ్డి, గౌస్‌బాబాలు కలిసి వారికి దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ రంజాన్ నెల పవిత్రమైనదని, ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, ధాన ధర్మాలతో ఈ నెలను అత్యంత ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ సందర్భంగా తోఫా గ దుస్తుల కిట్లను ముస్లీంలకు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. రంజాన్ పండుగను ఉత్సాహంగ సంతోషంగా జరుపుకోవటానికి

తూంకుంటలోని మజీద్ వద్ద రంజాన్‌ను పురస్కరించుకుని ప్రభుత్వం అందిన దుస్తులను పంపిణీ చేసిన మేడ్చల్ జిల్లా ఆర్టీఎ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి,పాల్గొన్న తదితరుల దృశ్యం

ప్రభుత్వం దుస్తులను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్‌కమిటీ సభ్యులు ఎండి అమజాద్‌ఖాన్, అప్పర్ బేగ్, షేక్ నవాబ్, తహేర్, అన్వర్ బేగ్, మున్వర్‌బేగ్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

..శామీర్‌పేట జిహెచ్‌ఎంసి కార్మికుల ఆందోళన

..ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.శివబాబు

శామీర్‌పేట, మార్చి 14, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.శివబాబు డిమాండ్ చేశారు. శనివారం శామీర్‌పేటలో జిహెచ్‌ఎంసి కార్మికులు కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ పోస్టర్‌ను ఆవిష్కరించి నిరసనలు తెలిపారు. ఈ నెల 16న జిల్లా కలెక్టరేట్‌ల వద్ద కార్మికుల హక్కుల సాధనకు మహాధర్నాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ నెల 23న ఛలో సెంట్రల్ లేబర్ కమిషనరేట్ (హైదరాబాద్) లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడటం కార్యక్రమాన్ని చేపట్టటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.శివబాబు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో జరిగే మహాదర్నా కార్యక్రమాన్ని ఛలో కమిషనరేట్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్మికులకు రోజుకు 8గంటల పనిదినంతో పాటు కనీసం నెలకు 26వేల రూపాయల వేతనం ఇవ్వాలని

శామీర్‌పేటలో జిహెచ్‌ఎంసి కార్మికులు నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని పోస్టర్‌ను ఆవిష్కరించిన ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.శివబాబు,తదితరుల దృశ్యం

ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మొరుగు శ్రీకాంత్, కార్మిక నాయకులు పోచయ్య, యాదగిరి, కిట్టు, నాగరాజు, కమలమ్మ, సుగుణ, భారతి, యాదమ్మ, కవిత, మౌనిక, కలమ్మ, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి లక్ష్యాన్ని ఎంచుకోవాలి

వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి

వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్

కీసర,మార్చి14,ప్రభాతవార్త: విద్యార్థులు మంచి లక్ష్యాన్ని ఎంచుకోవాలని కీసర ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి కీసరలోని గౌతమి డిఫెన్స్ అకాడమీ జూనియర్ కళాశాల కాలేజీ వీడ్కోలు ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులు మంచిగా చదివి తమ బంగారు భవిష్యత్తుకు బాట వేసుకోవాలని అన్నారు. విద్యార్థులు బాగా చదివి తమ కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.గౌతమి డిఫెన్స్ కళాశాల డైరెక్టర్ సత్యం మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి తమ దైన శైలిలో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు.ప్రతి విద్యార్థి నూతన ఒరవడితో ముందు కెళ్లాలని, వారు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని తల్లిదండ్రుల కలలు నిజం చేసు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గౌతమ్,వైస్ ప్రిన్సిపాల్ చంద్రయ్య,ఎక్స్ ఎయిర్స్ అధికారి సత్యనారాయణ,కస్యూడియన్ శ్రీధర్,రవీందర్, సాయి రాజ్,ఉపాధ్యాయులు ,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

-చాక్‌పీస్ పట్టిన చిన్నారుల చేతులు

-బాధ్యతాయుత పాత్రల్లో విద్యార్థుల ప్రతిభ

దౌల్తాబాద్,మార్చి 14,ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం గోకఫస్లవాద్ గ్రామంలోని పైనీయర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారంరోజు విద్యార్థులు ఉపాధ్యాయులై స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా ప్రత్యేకంగా తయారై పాఠశాలకు వచ్చారు.అనంతరం తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించి,ఉపాధ్యాయులు తమకు పాఠ్యంశాలు చెప్పేందుకు ఎంత కష్టపడుతున్నరనే విషయం తెలుసుకున్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులైన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయ రాసు,కరస్పాండెంట్ విరేశం,డైరెక్టర్ సుధాకర్‌లు మాట్లాడుతూ...విద్యార్థులు శ్రద్ధగా

స్వయం పరిపాలన దినోత్సంలో పాల్గొన్న ఉపాధ్యాయులు,విద్యార్థులు

చదువుకొని తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావడంతో పాటు మంచి ఉద్యోగాలు పొంది ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.జిల్లాకలెక్టర్‌గా అంజూమాన్ ఫాథిమాన్,డిప్యూటీ కలెక్టర్‌గా ఎస్.మహేష్,జిల్లా విద్యాదికారిగా బి.హరికృష్ణ,మండల విద్యాధికారిగా పి.ఆశోక్,తహసీల్దార్‌గా ఆదిత్యరెడ్డి,వీఆర్ఓగా కవిత,ప్రిన్సిపాల్‌గా ఎన్.సంకీర్తనరెడ్డి,వీరితో పాటు 40 మంది సీనియర్ విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్,సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగధీష్,రాజ్‌కమల్,అబ్దుల్ రహమాన్, శ్రీనివాస్,నర్సింలు,శ్వేత,సౌమ్య,మాధవి,మంజుల,నసీమ,దివ్యజ్యోతి,కవిత,ఫెలీనపాఫీ,సానీయ,ఆసీయా,అనిత,అరుణ,యశోద,గోవిందమ్మ,మహేశ్వరీ,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ నూతన ఎస్సైగా వేణుకుమార్

దౌల్తాబాద్,మార్చి 14,ప్రభాతవార్త: దౌల్తాబాద్ నూతన ఎస్సైగా వేణుకుమార్ శనివారంరోజు పదవీ బాధ్యతలు చేపట్టారు.దౌల్తాబాద్ మండలంలో ఇదివరకు ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్నా బి.రాజ్‌కుమార్ బదిలీ అయ్యారు.వికారాబాద్ విఆర్ లో విధులు నిర్వహిస్తున్నా ఎస్సై వేణుకుమార్ బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఈ సంధర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ..గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా,ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.మండలంలో దొంగతనాలు,పేకాట,ఇసుక అక్రమ రవాణా వంటి అసాంఘిక కార్య కలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామని,శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కృషిచేస్తామని అన్నారు.

ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన వేణుకుమార్

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జిల్లెడు చౌదరిగూడ,మార్చి 14,(ప్రభాతవార్త):

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చౌదరిగూడ సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ నర్సింహులు శనివారం ఒక ప్రకటనలో తెలిఎపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా 11గంటల నుంచి మధ్యాహ్నం 3:30గంటల వరకు విద్యుత్ సరఫర నిలిపివేయనున్నట్లు ఆయన పెర్కొన్నారు. విద్యుత్ అంతరాయానికి సబ్‌స్టేషన్ పరిధిలోని వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.

ప్రజాపాలనలో శ్రమదానాల వెల్లువ

మురహరిపల్లిలో మురహరిపల్లిలో నర్సరీ వద్ద చీపుర్లు పట్టి శుభ్రం చేస్తున్న అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి,పాల్గొన్న కమిషనర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు,అధికారుల తదితరుల దృశ్యం

నర్సరీలను శుభ్రం చేసిన మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు

శామీర్‌పేట, మార్చి 14, ప్రభాతవార్త: ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నర్సరీలను శుభ్రం చేసిన మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రమదానం చేస్తూ శుభ్రం చేశారు. శనివారం అలియాబాద్ మున్సిపాల్టీ పరిధిలోని మురహరిపల్లి, మజీద్‌పూర్ గ్రామాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీషకృష్ణారెడ్డి,కమిషనర్ చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో శానిటేషన్, పరిశుభ్రత కార్యక్రమాలను వారు నిర్వహించారు. వచ్చే జూన్‌లో మొక్కలను నాటే కార్యక్రమం ఉంటుందని దీని కోసం ఆయా గ్రామాల్లో ఉన్న నర్సరీలను ముందస్తుగా శుభ్రం చేసే కార్యక్రమానికి శ్రీకారం

అలియాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్యకార్మికులను సన్మానించిన మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీషకృష్ణారెడ్డి,పాల్గొన్న కమిషనర్ చంద్రశేఖర్, అధికారులు, సిబ్బంది తదితరుల దృశ్యం

చుట్టి మురహరిపల్లి, మజీద్‌పూర్ గ్రామాల్లోని ఆయా వార్డులో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కౌన్సిలర్లు యూసుఫ్‌బాబు, హనుమాన్‌దాస్, గురకల దీప, ఎల్లు దీపిక, హోపవత్ వెంకటేశ్, జశ్వంత్‌రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, నవీన్‌రెడ్డి, వరప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ సంబంధిత అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్,విజయకుమార్, పారిశుద్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

..అలియాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్య కార్మికులకు సన్మానం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించకుని అలియాబాద్ మున్సిపల్ మహిళా పారిశుద్య కార్మికులను మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీషకృష్ణారెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్‌లు సన్మానించారు. శనివారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద మహిళా పారిశుద్య కార్మికులకు సన్మాన కార్యక్రమం జరిగింది. మహిళా పారిశుద్య కార్యికులు చేస్తున్న కృషిని గుర్తించి వారిని సన్మానించి బహుమతులను వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్, విజయ్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అద్రాస్‌పల్లిలో రోడ్ల శుభ్రతకు చీపుర్లు పట్టిన నాయకులు

.. మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జామ్ రవి, పాల్గొన్న కమిషనర్, కౌన్సిలర్లు, నాయకులు

శామీర్‌పేట, మార్చి 14, ప్రభాతవార్త: మూడుచింతలపల్లి మున్సిపల్

అద్రాస్‌పల్లి గ్రామంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పరిశుభ్రతకు శ్రమదానం చేసిన మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జామ్ రవి, కమిషనర్, కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు, సిబ్బంది దృశ్యం

పరిధిలోని అద్రాస్‌పల్లి గ్రామంలోని 22,23వార్డులలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్లను పరిశుభ్రతకు చీపుర్లు పట్టి మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రమదానం చేశారు. శనివారం మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని అద్రాస్‌పల్లి గ్రామంలో రోడ్ల శుభ్రతకు చీపుర్లు పట్టి శుభ్రం చేసి,రోడ్లకు, ఇళ్ల పక్కన ఉన్న పిచ్చి

అద్రాస్‌పల్లిలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి చైర్మన్ జాము రవి, కమిషనర్ పవన్‌కుమార్, అధికారులు, కౌన్సిలర్లు తదితరుల దృశ్యం

మొక్కలను తొలగించారు. క్లీనింగ్, క్లియరింగ్ నిర్వహించారు. మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. దీనిలో కమిషనర్ పవన్‌కుమార్, కౌన్సిలర్లు అజయ్‌కుమార్, పి.ప్రభాకర్, నీరజ్‌గౌడ్, నాయకులు భూమేశ్‌గౌడ్, వెంకటేశ, శ్రీనివాస్‌గౌడ్,దత్తుగౌడ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొని శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అన్నోజిగూడలో ఈ వేస్ట్ మేగా డ్రైవ్‌లో పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ వాణి

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 14, ప్రభాత వార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా శనివారం పోచారం డివిజన్ అన్నోజిగూడలో ఈ వేస్ట్ మేగా డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. అన్నోజిగూడ ఎస్టీ కమ్యూనిటీ హాల్‌లో ఈ వేస్ట్ మెగా డ్రైవ్ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ఏ. వాణి పాల్గొని మాట్లాడుతూ సాంకేతికత పెరుగుతున్న కొద్ది ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పర్యావరణానికి పెద్ద సవాలుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాడైపోయిన సెల్‌ఫోన్‌లు, కంప్యూటర్ పరికరాలను ఎక్కడబడితే అక్కడ

పారవేయకుండా శాస్త్రీయ పద్ధతిలో రీసైక్లింగ్ చేయడమే ఈ డ్రైవ్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలి

సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య

షాబాద్, మార్చి 14, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షి ంచాలని గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య పేర్కొన్నారు. 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం గ్రామంలోని నర్సరీ ని సందర్శించారు. ఈ

నర్సరీని పరిశీలిస్తున్న దృశ్యం

సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విధిగా ప్రతి ఒక్కరూ 6 మొక్కలు నాటాలని చెప్పారు. ఈ సంవత్సరం ప్రజలందరికీ ఉపయోగపడేలా నారు తీసుకువచ్చినట్లు చెప్పారు. గ్రామంలోని నర్సరీ వనసేవక్ కుమ్మరి సుగుణమ్మ కు పలు సూచనలు చేశారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం మొక్కలు నాటే అవసరం ఎంతైనా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, ఉప సర్పంచ్ గణపురం ప్రభాకర్, వార్డు సభ్యులు జయమ్మ, బొగ్గుల సత్తయ్య, పి. స్వప్న, నాయకులు కుమ్మరి శివ రాములు, చీమల వెంకటయ్య, పి. అంజిరెడ్డి,పి. యాదయ్య, ఎం. నర్సింలు, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఫయాజ్, టీఏ అనిత తదితరులు పాల్గొన్నారు.సర్పంచ్ ను అభినందించిన ఎంపీఓమధ్యాహ్న సమయంలో సంకేపల్లిగూడ నర్సరీ ని మండల పంచాయతీ అధికారి నాసరయ్య సందర్శించారు. నర్సరీ రిజిష్టర్ ను పరిశీలించారు. నర్సరీ నిర్వహణ బాగుందని సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య ను అభినందించారు. తడి చెత్త ద్వారా సేంద్రీయ ఎరువు తయారీ కేంద్రం వద్ద ఎరువు తయారు చేయాలని సర్పంచ్ కు సూచించారు.

కంటోన్మెంట్ వాణి బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

సమస్యల పరిష్కారానికి కంటోన్మెంట్ వాణి

ఎమ్మెల్యే శ్రీగణేష్

అడ్డగుట్ట, మార్చి 14 ప్రభాతవార్త: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లి షెనాయ్ మున్సిపల్ గ్రౌండ్‌లో మోండా డివిజన్ ప్రజలకు కంటోన్మెంట్ వాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మారేడ్‌పల్లి షెనాయ్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేయనున్న వాణికార్యక్రమ ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించి మోండా డివిజన్ వాణి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాణి కార్యక్రమంలో తెలియజేయవచ్చన్నారు. జిహెచ్ఎంసి, రెవెన్యూ, జలమండలి, సివిల్‌సప్లయ్, పోలీస్ విభాగాల అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు అర్.డి నాగేశ్‌యాదవ్, నాయకులు బద్రి నాథ్ యాదవ్, సి.సంతోష్‌యాదవ్, చిర్రబోయిన వైష్ణవియాదవ్, సురవి శ్యాంసుందర్‌రెడ్డి, గణేష్ దేవాలయం చైర్మన్ అరవింద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే....

కంటోన్మెంట్, మార్చి 14 ప్రభాతవార్త: పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు, డాక్టర్లు ముందుకు రావాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. మోండా డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నేత సి.బద్రినాథ్‌యాదవ్ ఆధ్వర్యంలో శనివారం వెస్ట్ మారేడ్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వివిధ విభాగాల డాక్టర్లు రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

కంటోన్మెంట్ బోర్డుకు నిధులు విడుదల చేయాలి



రక్షణశాఖ ప్రిన్సిపల్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జంపన ప్రతాప్

కంటోన్మెంట్, మార్చి 14 ప్రభాతవార్త: ఆదాయ వనరులు తగ్గడంతో కంటోన్మెంట్ బోర్డు దివాలా తీస్తుందని, అందుకు బోర్డు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ రక్షణ శాఖ ప్రిన్సిపల్ డైరెక్టర్ రవీంద్రను శనివారం బోర్డులో కలిసి వినతిపత్రం అందజేశారు. 2009-11 మధ్య కాలంలో సికఁఁగా పనిచేసిన రవీంద్ర ఉన్న సమయంలో తాను బోర్డు ఉపాధ్యక్షుడుగా పని చేసి ఆనాటి పరిస్థితులపై చర్చించారు. అప్పట్లో మంచినీటి కోసం ఏటా 27 కోట్లు వచ్చించినప్పటికీ 110 కోట్లు మిగులు బడ్జెట్ ఉండేదని గుర్తు చేశారు. సర్వీస్ ఛార్జీలు విడుదల కాకపోవడంతో భారీ నిధుల కొరత ఏర్పడిందన్నారు. అక్షాయ్ టోల్ టాక్స్‌రద్దు కావడంతో బోర్డుకు భారీ నష్టం ఏర్పడిందని ఆయన దృష్టికి తెచ్చారు. తన దృష్టికి వచ్చిన అంశాలపై అధికారులతో సమీక్షించి చర్యలు తీసుకుంటామని పీడీ రవింద్ర హామీ ఇచ్చారు.

డిప్లమా హోల్డర్లు అభివృద్ధి చెందాలి : యోగితా రాణా

ప్రజాపాలన ప్రగతిప్రణాళిక జ్యోతి ప్రజ్వలనచేస్తున్న యోగితా రాణా

అడ్డగుట్ట, మార్చి 14 ప్రభాతవార్త: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న డిప్లమా హోల్డర్స్ విద్యాపరంగా అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ శ్రీదేవసేనలు అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సికింద్రాబాద్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై పాలిటెక్నిక్ విద్యార్థులకు ప్లేస్‌మెంట్ ఆర్డర్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ కోర్సులలో డిప్లమా పూర్తిచేసుకున్నవారు వారికి అందిస్తున్న ప్లేస్‌మెంట్‌లో ప్రతిభకనబర్చి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.కార్యక్రమంలో రీజినల్ జాయింట్ డైరెక్టర్ పుల్లయ్య, ఎలక్ట్రానిక్స్ కళాశాల ప్రిన్సిపాల్ రాంమోహన్ రెడ్డి, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సువర్ణలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వందమంది విద్యార్థులకు ప్లేస్‌మెంట్ అపాయింట్‌మెంట్‌ను అందజేశారు.

ఘనంగా రైటర్స్ మీట్ రజతోత్సవం

జూబ్లీహిల్స్, మార్చి 14 ప్రభాతవార్త : రచయితలు సమాజానికి దారి చూపించే మార్గ దర్శకులని వారిని గౌరవించాల్సిన బాధ్యత అందరి పై ఉందని డా. బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి అన్నారు. డా. బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలుగుశాఖ కళల విభాగం ఆధ్వర్యంలో రచయితల సంఘం రజతోత్సవం సందర్భంగా రైటర్స్ మీట్ పేరుతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. రచయితలు, ప్రజలు తమ అభి ప్రాయాలను స్వేచ్ఛగా మాట్లాడుకునేందుకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎల్లప్పుడూ వేదికగా ఉంటుందన్నారు. ఈ సంఘం స్థాపించి ఇరవై ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరుపుకునే వేడుక రజతోత్సవంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ భాగస్వామి కావడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన వక్త ప్రఖ్యాత రచయిత అల్లం రాజయ్య మాట్లా డుతూ విరసం లాంటి ప్రగతిశీల సంస్థల మూలంగానే డెమోక్రటిక్ స్పేస్ కోసం రైటర్స్ మీట్ సంస్థ ఏర్పడిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మాతృ బాషకు సంక్షోభ కాలం నడుస్తోందని, ఈ సంక్షోభ కాలాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో సామాన్య ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటికి పరిష్కారాలు సూచించే విధంగా రచనలు చేయడానికి ఈ సదస్సు గొప్ప అవకాశం కల్పిస్తుందన్నారు. దక్షిణాది రాష్ట్రాలలోని తెలుగు రచయితలను ఒకచోట చేర్చి, తెలుగు సాహిత్యానికి కొత్త దిశను చూపుతుందిని పేర్కొంటూ కార్యక్రమ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత ఖధీర్ బాబు, ప్రఖ్యాత పాత్రికేయులు, సంపాదకులు డా. కె. శ్రీనివాస్, రచయిత వీక్షణం ఎడిటర్ఎన్. వేణ ుగోపాల్, ప్రఖ్యాత రచయితలు ఎల్.వి. రెడ్డి, కె.ఎన్ మల్లీశ్వరీ, కుప్పిలి పద్మ, బి. ఎస్. రాములు, ఎన్. రజని, వాసిరెడ్డి నవీన్, పలువురు కథకులు, పలు రాష్ట్రాల నుంచి రచయితలు ఈ సదస్సులో పాల్గొన్నారు.

మీట్ వేడుకల్లో పాల్గొన్న రచయితలు, వర్సిటీ ఆచార్యులు

నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలి

సిఎంసి కమిషనర్ సృజన

హైదరాబాద్, మార్చి 14,ప్రభాతవార్త: నిర్మాణవ్యర్థాలను ఎప్పుటికప్పుడు తరలించాలని సిఎంసి కమిషనర్ జి.సృజన అన్నారు. శనివారం గచ్చిబౌలి ప్రాంతంలోని ఐకియా-మీనాక్షి డిలైట్ రోడ్డు మార్గంలో పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాల తొలగింపు పనులను ఆమె పరిశీలించారు. రోడ్డు వెంట రెండు చోట్ల గుర్తించిన డెబ్రిస్ గుట్టలను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్, రంగారెడ్డి ఆర్డీఓ, అసిస్టెంట్ డైరెక్టర్ (మైన్స్) రంగారెడ్డి, ఐఏఎల్ఏ జోనల్ మేనేజర్, కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, మాధాపూర్ డీఈఈ (ఎస్‌డబ్ల్యూఎం), రాంకీ వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్ ప్రతినిధులు కలిసి సంయుక్తంగా పర్యటించారు. రోడ్డు వెంట పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలను త్వరితగతిన తొలగించి ప్రాసెసింగ్ యూనిట్‌కు తరలించి శాస్త్రీయంగా ప్రాసెస్ చేయడం, అనంతరం ఆ ప్రదేశాన్ని సరైన విధంగా వినియోగించే అవకాశాలపై అధికారులతో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న గచ్చిబౌలి ప్రాంతంలో రోడ్డు భద్రత, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా డెబ్రిస్ తొలగింపును త్వరగా పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు.తర్వాత ఎన్ఏసీ ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనితీరును పరిశీలించారు. అసిస్టెంట్ కమిషనర్ (శానిటేషన్)తో కలిసి ఇళ్లనుంచి సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను స్వీకరించడం, వర్గీకరించడం వంటి ప్రక్రియలను సమీక్షించారు. ఈ సందర్భంగా ట్రైడెంట్ హైదరాబాద్ సంస్థ 250 కిలోల బల్క్ ఈ-వేస్ట్‌ను అందజేసినందుకు కమిషనర్ వారికి ప్రశంసాపత్రాన్ని అందజేశారు.కేంద్రంలో ఈ-వేస్ట్ సేకరణ, నిల్వ, నిర్వహణ విధానాలను పరిశీలించిన కమిషనర్ ఇళ్లలో ఉపయోగించని ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతిపొందిన కేంద్రాల ద్వారా మాత్రమే ఇచ్చేలా ప్రజల్లో అవగాహన పెంచాలని అధికారులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఈ-వేస్ట్ శాస్త్రీయ నిర్వహణ అత్యంత అవసరమని ఆమె పేర్కొన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న సిఎంసి కమిషనర్ జి.సృజన

ఉమెన్ వరల్డ్‌రికార్డ్‌ను రమ్యకు అందజేస్తున్న రమణారావు, సుధీర్‌రెడ్డి

రాగరమ్య ఉమెన్ వరల్డ్ రికార్డ్ కైవసం

రవీంద్రభారతి, మార్చి 14 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రముఖ రాగరమ్య సంస్థ ప్రతిష్టాత్మకంగా మహిళామణులతో మహిళా మణిహారం శీర్షికన నిర్వహించిన పలు సాంస్కృతిక సంప్రదాయ కార్యక్రమాలతో ఉమెన్ వరల్డ్ రికార్డ్ కైవసం చేసుకుంది. ఇందులో భాగంగా స్త్రీలు తమ సంప్రదాయ కట్టుబొట్టు వస్త్రాలంకరణ వైవిధ్య ప్రదర్శనలతోపాటు చిన్నారి కళాకారులచే కూచిపూడి నృత్యాలు, శాస్త్రీయ సంగీతం, అన్నమాచార్య కృతులు, జానపద నృత్యాలు విచ్చేసిన అశేష ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. అంధ విద్యార్థుల సినీగీతాల ఆలాపన, చిన్నారుల ఫాన్సీ డ్రెస్ పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అబ్బురపరిచాయి. ముఖ్యంగా ప్రవాస భారతీయురాలు ఇషా కూచిపూడి నృత్య విన్యాసాలు నేత్రపర్వం కావించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లయన్ కె.వి.రమణారావు, ఆత్మీయ అతిథులు సుధీర్‌రెడ్డి, సంస్థ అధ్యక్షురాలు రమ్య తదితరులతో కలిసి మహిళా మణిహారం ప్రదర్శనల్లో పాల్గొన్న మహిళలు, చిన్నారి కళాకారులను జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

14న బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్స్ కవాతు, సభ

మాట్లాడుతున్న పిడమర్తి రవి

సైఫాబాద్, మార్చి 14 ప్రభాతవార్త: ఏప్రిల్ 14వ తేదీన మూడు డిమాండ్లతో బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్స్ కవాతు, సభ నిర్వహిస్తున్నామని మహానీయులు జయంతి ఉత్సవాల కమిటీ తెలిపింది. 14వ తేదీ సాయంత్రం 4 గంటలకు బషీర్‌బాగ్‌లోని డా.బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి సచివాలయం సమీపంలోని 125 అడుగుల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు వేలాది మందితో ర్యాలీ నిర్వహిస్తున్నామని జయంతి ఉత్సవాల కమిటీ ముఖ్య ప్రతినిధి పిడమర్తి చెప్పారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ర్యాలీ ప్రదాన ఉద్దేశ్యం తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజాల స్థలం ఇవ్వాలని, ఎస్సీలకు 20 శాతం, బిసిలకు 42 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని కోరారు. మహానీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా కొండల శ్రీనాథ్‌రావు, అధ్యక్షుడిగా ఎం.డి.రహిం, కన్వీనర్‌గా చందునాయక్, మహిళా చైర్మన్‌గా కోట ఉషారాణి, కన్వీనర్‌గా వరలక్ష్మి, విద్యార్థి జెఎసి చైర్మన్‌గా బోరెల్లి సురేష్, కన్వీనర్‌గా జోగు రమేష్, యూత్ కన్వీనర్‌గా నక్కా మహేష్, అధ్యక్షుడిగా రింగు రాంబాబులను పిడమర్తి రవి నియమించారు.

గోల్నాకలో రంజాన్ తోఫా పంపిణీ

హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త: రంజాన్ పండుగ పురస్కరించుకుని అంబర్‌పేట్ నియోజకవర్గం, గోల్నాక డివిజన్‌లోని మసిజద్ కరీమా ఒమర్జ్ (జిందా మస్జిద్), మస్జిద్ ఇ గుల్జార్ ఇబ్రహీం ఓ ఇస్మాయిల్ (క్వాద్రి బాగ్ మస్జిద్) వద్ద రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమంకు స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హాజరై, ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియచేసి, అర్హులైన కుటుంబాలకు రంజాన్ తోఫా ప్యాకెట్లు అందచేశారు.

తోఫా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



బీజేఆర్‌నగర్‌లో సమస్యల గురించి తెలుసుకుంటున్న జలమండలి అధికారులు

బిజెఆర్‌నగర్‌లో పర్యటించిన జలమండలి అధికారులు

జూబ్లీహిల్స్, మార్చి 14, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్‌నగర్ బిజెఆర్‌నగర్ ప్రాంతంలో తక్కువ ఒత్తిడితో తాగునీటి సరఫరా కావడంతో పాటు మురుగు నీరు పొంగిపొర్లడం తదితర సమస్యలపై స్థానికుల ఫిర్యాదు మేరకు జలమండలి అధికారులు శనివారం ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆదేశాల మేరకు జలమండలి ఫిల్మ్‌నగర్ ఇన్‌చార్జ్ మేనేజర్ అభిషేక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ బీజేఆర్ నగర్‌కు వచ్చి పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఫిల్మ్ నగర్ 18 బస్తీల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిడి నర్సింగ్ రావుతో కలిసి అధికారులు పలు ప్రాంతాలను సందర్శించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తాగునీటి సరఫరా ఒత్తిడి పెంచడం, మురుగు నీటి సమస్యను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ వెల్ఫేర్ కమిటీ నాయకులు యాదగిరి, కృష్ణ, డాక్టర్ నర్సింహా, శ్యామ్, ప్రభాకర్, ధనమ్మ, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు, నిత్యావసర సరుకులు పంపిణీ

హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాక అన్ని వర్గాలకు సమన్యాయం చేసే దిశగా రేవంత్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్వర్ ఉల్ ఉలూం ఇన్‌స్టిట్యూషన్స్ కార్యదర్శి నవాబ్ మహబూబ్ అలంఖాన్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి నవాబనముజాహిద్ అలంఖాన్ స్పష్టం చేశారు. శనివారం అంబర్‌పేట ఏ.కే.ప్లాజా ఫంక్షన్ హాల్‌లో రంజాన్ పండుగ సందర్భంగా నవాబ్ మహబూబ్ అలంఖాన్ ఆధ్వర్యంలో మహిళలకు నిత్యావసర సరుకులు, చీరలు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మైనారిటీ సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కవులు, కళాకారులకు ఉగాది పురస్కారాలు అందజేస్తాం

సైఫాబాద్, మార్చి 14 ప్రభాతవార్త: శ్రీవరాభవ నామ తెలుగు సంవత్సరం ఉగాది-2026 పండువ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాలలోని జిల్లాల్లో మారుమూల గ్రామాలు, పట్టణాలలో మట్టిలో మాణిక్యాలా ్లగా దాగిఉన్న కవులు, కళాకారులు, రచయితులు, విద్యావంతులు, ఉపాధ్యా యులు, మేధావులు, వైద్యులు, సమాజ సేవకులు, జర్నలిస్టులు, ఆధ్యాత్మిక వేత్తలు తదితరుల ప్రతిభ, సేవలను గుర్తించి ఉగాది పురస్కారాలతో ఘనం గా సత్కరించనున్నామని లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320 ఎ పేరిట ఉగాది పురస్కారాలు అందజేయనున్నామని లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్లబ్ ప్రతినిధులు లయన్ పి.రమేష్‌చంద్రబాబు, లయన్ పి.ఉమాశంకర్, లయన్ డా.ఇ.ఎస్.సూర్యనారాయణ మాష్టారు మాట్లాడుతూ ఈ ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ సభ కార్యక్రమం ఈ నెల 29న ప్యారడైజ్ సర్కిల్ సమీపంలోని లయన్స్ భవన్‌లో జరుగుతుంద న్నారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320 ఎ గవర్నర్ డా.జి.మహేందర్‌కుమార్ రెడ్డి పాల్గొంటారని వారన్నారు. ప్రతిభావంతుల పురస్కారాల ఎంపిక కొరకు వారి సేవలను, ప్రతిభలను తెలియజేసే సర్టిఫికేట్స్, ఫోటోలు, పత్రికల క్లిప్పింగ్స్, గతంలో పొందిన పురస్కారాల సర్టిఫికెట్స్ ఫోటోలు, జిరాక్స్ కాపీలతోపాటు 4 పాస్‌పోర్టు సైజు ఫోటోలను జతచేసి ఈ నెల 20వ తేదీలోగా తమ కార్యాలయానికి పంపాలని కోరారు. మిగిలిన వివరాల కోసం 965234 7207 లో సంప్రతించాలని వారు విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న రమేష్‌చంద్రబాబు

23 నుంచి రిలే నిరాహార దీక్షలు

చిక్కడపల్లి, మార్చి 14 (ప్రభాతవార్త) : చేనేత కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చి 23, 24, 25 తేదీల్లో నగరంలో ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ పిలుపునిచ్చారు. దీక్షలకు సంబంధించిన కరపత్రాన్ని శనివారం చిక్కడపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ.. నేతన్న భరోసా పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించి రెండేళ్లు గడిచినా అతీగతీ లేదని విమర్శించారు. త్రిఫ్ట్ పథకంలో కార్మికులు తమ వాటా డిపాజిట్ చేస్తున్నా, ప్రభుత్వం మాత్రం రెండు నెలలకే పరిమితమైందని మండిపడ్డారు. జియో ట్యాగ్ ఉన్న కార్మికులు మరణిస్తే అందించే రూ. 5 లక్షల బీమా ఏడాదిన్నరగా పెండింగ్‌లో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సహకార సంఘాలకు 13 ఏళ్లుగా ఎన్నికలు నిర్వహించకపోవడంతో వ్యవస్థ కుప్పకూలుతోందని, తక్షణమే ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ రుణమాఫీ చేయాలి, 202627 రాష్ట్ర బడ్జెట్‌లో చేనేత రంగానికి రూ. 2,000 కోట్లు, టెక్స్‌టైల్ రంగానికి రూ. 2,000 కోట్లు కేటాయించాలి, నిధుల సాకుతో పథకాలను ఆపడం సరికాదని, ఉపాధి కోల్పోతున్న నేతన్నలను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎం.వి. రమణ, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, కార్యదర్శి ముషం నరహరి తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షల సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న వనం శాంతి కుమార్, ఎంవీ రమణ

మెహదీపట్నం రైతు బజార్, బస్ స్టాప్ వద్ద

స్కైవాక్ నిర్మాణ పనులు..ట్రాఫిక్ మళ్లింపులు

మెహిదీపట్నం, మార్చి 14, ప్రభాతవార్త : మెహదీపట్నం రైతు బజార్, బస్ స్టాప్ వద్ద చేపట్టిన స్కైవాక్ నిర్మాణ పనుల దృష్ట్యా, ట్రాఫిక్ రద్దీని నివారించడంతోపాటు రాకపోకలు సజావుగా సాగేందుకు దారి మళ్లింపులను చేపట్టడం జరిగిందని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ డి.జోయల్ డేవిస్ తెలిపారు. ఈ సందర్భంగా వాహనాల రాకపోకల మళ్లింపు వివరాలను వెల్లడించారు. మెహదీపట్నం రైతు బజార్ వద్ద వాహనాల రాకపోకలను ఈనెల 14 మరియు 15వ తేదీలలో శనివారం అర్ధరాత్రి 12:00 గంటల నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటాయన్నారు.

ట్రాఫిక్ మళ్లింపులు... ప్రత్యామ్నాయ మార్గాలు:

టోలిచౌకి, లంగర్ హౌస్ మరియు అత్తాపూర్ నుండి నానల్‌నగర్ రేతిబౌలి మీదుగా మాసబ్ ట్యాంక్ వైపు వెళ్లే వాహనాలు పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పిలర్ నంబర్ 23 వద్ద ఎదురుదిశలోకి మళ్లించడంతో ఇవి తిరిగి పిల్లర్ నంబర్ 4, 5 వద్ద సాధారణ మార్గంలోకి చేరుకోవచ్చు అన్నారు. మాసబ్ ట్యాంక్, ఎన్ఎండిసి, ఎస్.డి. ఐ హాస్పిటల్ నుండి రేతిబౌలి నానల్ నగర్ వైపు వెళ్లే వాహనాలు పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నంబర్ 2 మరియు 3 (అజీజియా మసీదు) వద్ద మెరాజ్ కేఫ్ మీదుగా కుడి వైపునకు మళ్లించడంతో ఇవి మెహదీపట్నం పిల్లర్ నంబర్ 15 వద్ద తిరిగి సాధారణ మార్గంలోకి వస్తాయన్నారు. వాహనదారులు ట్రాఫిక్ అప్‌డేట్స్ కోసం సోషల్ మీడియా వేదికలైన హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఫేస్‌బుక్ పేజీ, ఎక్స్ హ్యాండిల్ ను అనుసరించవలసిందిగా కోరారు. ప్రయాణంలో ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే, సహాయం కోసం మా ట్రాఫిక్ హెల్ప్‌లైన్ నంబర్ 9010203626 కు కాల్ చేయాలని సూచించారు. నగర పౌరులందరూ పైన పేర్కొన్న ట్రాఫిక్ మళ్లింపులను గమనించి, తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని మరియు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

ముస్లింలకు తోఫా కిట్ల పంపిణీ

బేగంపేట, మార్చి 14, ప్రభాతవార్త : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తుందని యువ నాయకులు రాహుల్, అభిషేక్ అడపా అన్నారు. శనివారం సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని ఒల్డ్‌కస్టమ్స్ బస్తీలో ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున వచ్చిన ఈద్ తోఫా కిట్లను వారు పంపిణీ చేసారు. సనత్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోట నీలిమ నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని బేగంపేట ఒల్డ్‌కస్టమ్స్ బస్తీలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒకటొకటిగా అమలు చేస్తుదన్నారు. 400 ఈద్‌కా తోఫా కిట్లను బేగంపేట డివిజన్ పరిధిలోని ఒల్డ్‌కస్టమ్స్, బ్రాహ్మణవాడీ. మాతాజీనగర్ తదితర బస్తీలకు చెందిన ముస్లింలకు అందజేసారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హనీఫ్‌ఖాన్, మునీర్‌ఖాన్, అల్తమాష్, నసీర్(అడ్డు), ఆయూబ్, బబ్లూ, నవాజ్, ఇబ్రహీం, తస్లీం, జమీర్, జులేఖ, చంద్రకళ, రాధ పాల్గొన్నారు.

సర్వమత సమానత్వమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం

కొలను హనుమంతరెడ్డి

కుత్బుల్లాపూర్, మార్చి 4 ప్రభాతవార్త: సర్వమత సమానత్వమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలను హానుమంతరెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి చింతల్ రాయల్ ప్యాలెస్ ఫంక్షన్ హాలు, ఎన్.ఆర్.గార్డెన్స్‌లో 24 మజీదుల ముస్లింలకు యువజన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ముద్దాపురం శ్రీకాంత్‌గౌడ్ నాయకత్వంలో నిర్వహించిన దావత్-ఇ-ఇఫ్తార్ విందుకు మాజీఎమ్మెల్యే మైనంపల్లి హానుమంతరావు, కూన శ్రీశైలంగౌడ్, కర్నె ప్రభాకర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలను హానుమంతరెడ్డి మాట్లాడుతూ లౌకికవాద ప్ర

టేక్మాల్‌లో ప్రశాంతంగా పదవతరగతి పరీక్షలు

టేక్మాల్ పరీక్షాకేంద్రం వద్ద విద్యార్థులు

టేక్మాల్, మార్చి 14, ప్రభాతవార్త:
టేక్మాల్ పదవతరగతి పరీక్షలు శనివారం నుండి ప్రారంభంకాగా టేక్మాల్ మండలంలో 467మంది విద్యార్థులకుగాను ఒకరు గైర్హాజర్ అయ్యారు. టేక్మాల్ మండలంలో మొత్తం 466మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. టేక్మాల్ ఎ సెంటర్లో 199విద్యార్థులు, టేక్మాల్ బి సెంటర్లో 157మంది విద్యార్థులు సి సెంటర్లో 111మంది విద్యార్థులు ఈ రెండు సెంటర్లు టేక్మాల్ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించగా సి సెంటర్ మండల పరిధిలోని ధనురా గ్రామంలో నిర్వహిస్తున్నారు. పరీక్షలను టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్ సిబ్బందితో సెంటర్లవద్ద బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎస్సై అరవింద్‌కుమార్ మాట్లాడుతూ, పరీక్షానిర్వహణ సెంటర్ల ఆవరణంలో 144సెక్షన్ ఉందని పరీక్షనిర్వహించే ప్రాంతాల్లో ఎవరు కూడా సంచరించకూడదని హెచ్చరించారు.

చంద్రుతండలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

చంద్రుతండలో సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

టేక్మాల్, మార్చి 14, ప్రభాతవార్త:
టేక్మాల్ మండలపరిధిలోని చంద్రుతండలో సిసి రోడ్డు నిర్మాణం పనులను శనివారం సర్పంచి స్రవంతిసర్దార్, నాయకుల చేతులమీదుగా ప్రారంభించారు. అభివృద్ధి పనులకు పార్టీలకతీతంగా సహకరించాలని అన్నారు. చంద్రుతాండలో జాతీయ ఉపాధిహామీ నిధులనుండి సుమారు 5లక్షల రూపాయల నిధులచే చేపట్టడం జరిగిందని, కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటినుండి అనేక సంక్షేమపథకాలు ప్రవేశ పెడుతుందన్నారు. గ్రామాల అభివృద్ధికోసం కోట్లాదిరూపాయలకే నిధులుకేటాయించి అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు. ప్రజల అవసరాలను గుర్తించి గ్రామాభివృద్ధి, చేపట్టడం జరుగుతుందన్నారు. ముందుగా గతంలో గుర్తించిన ప్రాధాన్యత పనులను మాత్రమే చేపడుతున్నట్లు ఆమె అన్నారు. కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్, జగన్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎల్లంపల్లి సత్యనారాయణ, మెదక్ రవాణాశాఖ కమిటీ సభ్యుడు మల్లారెడ్డి, అచ్చన్నపల్లి సర్పంచి సాయిల్‌గౌడ్, మహేష్‌రెడ్డి, సేవాలాల్, పిఎసిఎస్ డైరెక్టర్ చందర్, వార్డ్‌మెంబర్లు తదితరులున్నారు.

ఇసోజీపేటలో సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

ఇసోజీసేటలో సిసి రోడ్లకు శ్రీకారంచుడుతున్న కాంగ్రెస్‌నేత

చౌటకూరు, మార్చి 14, ప్రభాతవార్త:
మండల పరిధిలోని ఇసోజీపేటలో 20లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణానికి శనివారం గ్రామ సర్పంచి విజేందర్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లన్నగారి దుర్గారెడ్డి భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు నిర్మాణానికి శ్రీకారంచుట్టారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ గ్రామాభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరుచేస్తున్నారని, ఎన్ఆర్ఈజిఎస్ పథకంలో రూ.20లక్షలను మంజూరు చేయగా రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, నాయకులు నాయకుని గోవర్ధన్, సత్తార్ పటేల్, రవికుమార్, వార్డుసభ్యులు నరేందర్, గణపతి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కమనీయంగా లక్ష్మీఅనంతపద్మనాభస్వామి కళ్యాణోత్సవం

–పాల్గొని పూజలు చేసిన మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, మార్చి 14, ప్రభాతవార్త:
మండలపరిధిలోని ముత్తంగిడివిజన్ పరిధిలోని వెలిమెలగ్రామంలో శ్రీలక్ష్మీ అనంతపద్మనాభస్వామి బ్రహ్మోత్సవాలు కమనీయంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీలక్ష్మీఅనంతపద్మనాభస్వామి కళ్యాణోత్సవం కనులపండువగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్లు పట్లోళ్ల రవీందర్‌రెడ్డి, ఒగ్గు సుచిరత కొమురయ్యల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలకు రాష్ట్ర మాజీ ప్రొటెంచైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి వెన్నవరం ఆదర్శ్‌రెడ్డిలు హాజరై స్వామివారికి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మెట్టు కుమార్‌యాదవ్, తొంట అంజయ్యయాదవ్, మాజీ సర్పంచి మల్లేపల్లి బుచ్చిరెడ్డి, నాయకులు జగన్నాథ్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, దయాకర్, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

గుమ్మడిదల 1వ వార్డులో నల్లపోచమ్మ విగ్రహప్రతిష్ఠ

గుమ్మడిదల, మార్చి 14, ప్రభాతవార్త:
నల్లపోచమ్మ అమ్మవారి కృపతో భక్తులు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని గుమ్మడిదల మున్సిపల్‌చైర్మన్ చిన్నపాపని కుమార్‌గౌడ్ అన్నారు. గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని 1వవార్డులో నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో శనివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్‌కమిషనర్ దశరథ్‌తోకలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కత్తుల రమేష్, మాజీసర్పంచి నరసింహారెడ్డి, నాయకులు పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ నిర్వాహకులు, దాసరి భూచయ్య, మహేష్, బిక్షపతిరెడ్డి పాల్గొన్నారు.

సొంత నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

అమీన్‌పూర్, మార్చి 14, ప్రభాతవార్త:
జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ 270 డివిజన్‌లో ఉన్న నల్లూరి హైట్స్ అపార్ట్మెంట్ కాలనీవాసుల సమస్యకు అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్‌రెడ్డి స్పందించి సొంతనిధులతో సిసిరోడ్డు నిర్మాణపనులను ప్రారంభించారు. నల్లూరి హైట్స్ కాలనీలో రోడ్డుసౌకర్యం లేకపోవడంతో స్థానికప్రజలు చాలాకాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీవాసులు ఇటీవల శశిధర్‌రెడ్డిని కలిసి సమస్యలను వివరించిన వెంటనే స్పందించిన శశిధర్‌రెడ్డి, రోడ్డుసమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈరోజు నల్లూరి హైట్స్ సమీపంలో సుమారు 124మీటర్ల పొడవుగల సిసిరోడ్డు నిర్మాణపనులను సొంతనిధులతో ప్రారంభించారు. రోడ్డుపనులు ప్రారంభమైనందుకు కాలనీవాసులు శశిధర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పరీక్షలకు పటిష్ట పోలీసు బందోబస్తు

–పరీక్షాకేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

మెదక్, మార్చి 14, ప్రభాతవార్త:
మెదక్ జిల్లాలో జరుగుతున్న పదోతరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా సర్థనలోని ప్రభుత్వ పాఠశాల, మెదక్ పట్టణంలోని సిద్ధార్థ హైస్కూల్, గర్ల్స్ హైస్కూల్ పరీక్షాకేంద్రాలను మెదక్‌జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ శనివారం పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసుశాఖ తరపున విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పరీక్షాకేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 (పూర్వం 144 సెక్షన్) అమలుచేస్తున్నట్లు తెలిపారు. చీటీలుపంపించడం, ప్రశ్నాపత్రాలలీకేజ్ వంటి సామాజిక వ్యతిరేకచర్యలకు పాల్పడితే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేకనిఘా ఉంచడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాల రవాణా, పరీక్ష అనంతరం సమాధాన పత్రాల భద్రత కోసం ప్రత్యేక పోలీసు ఎస్కార్ట్ ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఈసందర్భంగా నిరంతర పోలీసు పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా పరీక్షలసమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక బందోబస్తు కొనసాగుతుందని అదనపు ఎస్పీ మహేందర్ తెలిపారు.

68 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

కొండాపూర్, మార్చి 14, ప్రభాతవార్త:
కొండాపూర్ మండలంలో గ్రామీణాభివృద్ధికి మరో ముందడుగు పడింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీపథకం నిధులతో రూ.68 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. మండలంలోని అనంతసాగర్, సైదాపూర్, మారేపల్లి, కొండాపూర్ గ్రామాలకు రూ.8లక్షలచొప్పున, శివన్నగూడెం, హరిదాస్‌పూర్, తమ్మలిభాయితాండా, మునిదేవునిపల్లి గ్రామాలకు రూ.6లక్షలచొప్పున నిధులుకేటాయించి సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. అదనంగా మండలకేంద్రం కొండాపూర్ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న రెండు మహిళల సమైక్య భవనాలకు కూడా శంకుస్థాపన చేశారు. గ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు విఠల్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి మల్లగౌడ్, మాణిక్ ప్రభు, పాండురంగం, ఇంద్రకరణ్ గ్రామ సర్పంచి సర్పంలు, మాజీ సర్పంచి ఇంద్రారెడ్డి, సైదాపూర్ సర్పంచి రాధికారామగౌడ్, మారేపల్లి సర్పంచి సంగీతఅనిల్, శివన్నగూడెం సర్పంచి వినోద్‌కుమార్, హరిదాస్‌పూర్ సర్పంచి నేనావత్ రాంచందర్, మునిదేవునిపల్లి సర్పంచి దప్పు కృష్ణ, ఉపసర్పంచి వరలక్ష్మికృష్ణరెడ్డి, కొండాపూర్ సర్పంచి స్రవంతిఅమరేందర్‌రెడ్డి, ఉపసర్పంచి రాజ్‌కుమార్, మాజీసర్పంచి రుక్మొద్దీన్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

విస్తరణ పనులను ప్రారంభించిన మాజీ కార్పోరేటర్ దంపతులు

రామచంద్రాపురం, మార్చి 14, ప్రభాతవార్త:
రామచంద్రాపురంలోని బ్రాంచిలోని విద్యాభారతి హైస్కూల్‌లో విస్తరణ భవననిర్మాణ పనులను శనివారం భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెన్నవరం సింధూతో కలిసి పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. హైస్కూల్‌లో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో విస్తరణ పనులు చేపట్టినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, భారతీ విద్యాసమితి అధ్యక్షులు ఎ.దామోదర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఆర్‌బి అవధానులు, కార్యదర్శి శ్రీగల్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రవి, సబ్‌కమిటి అధ్యక్షులు ముకుంద్‌రెడ్డి, ఎల్ఐజి విబిహెచ్ఎస్ స్కూల్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, బిహెచ్ఈఎల్ విబిహెచ్ఎస్ స్కూల్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు కృష్ణగౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పరీక్షాకేంద్రాలను తనిఖీ చేసిన మెదక్ ఆర్డీఓ

–పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించిన ఆర్డీఓ రమాదేవి

తనిఖీలో పాల్గొన్న ఆర్డీవో, ఎమ్మార్వో, పోలీస్, విద్యాశాఖ అధికారులు

మెదక్, మార్చి 14, ప్రభాతవార్త:
పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ ఆదేశాల మేరకు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు శనివారం ఆర్డీఓ రమాదేవి, ఎస్ఎస్సి మహేందర్ పరీక్షాకేంద్రాలను జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ న్యూ హైస్కూల్, సెయింట్ డాన్ బాస్కో స్కూల్‌లను తనిఖీచేశారు. పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయన్నారు. పరీక్షాకేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ఇతర అవసరమైన సదుపాయాలు తదితర అంశాలపై అధికారులు అడిగి తెలుసుకోవడం జరిగిందని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అలాగే పరీక్షల నిర్వహణలో నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈతనిఖీల సందర్భంగా తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, హెల్త్ క్యాంప్ సిబ్బంది, పోలీస్‌లు, సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పడమటి మహిపాల్‌రెడ్డి

గుమ్మడిదల, మార్చి 14, ప్రభాతవార్త:
పటాన్‌చెరు నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్‌కమిటీ డైరెక్టర్‌గా గుమ్మడిదల గ్రామానికిచెందిన పడమటి మహిపాల్‌రెడ్డి శుక్రవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. పటాన్‌చెరు మార్కెట్‌యార్డులో నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం సమక్షంలో ఆయన పదవీప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఇదేకార్యక్రమంలో వీరన్నగూడెం గ్రామానికి చెందిన బిక్షపతి కూడా మార్కెట్‌కమిటీ డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో గుమ్మడిదల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, వ్యాపారులు మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీన బాలహనుమంతుణ్ణి దర్శించుకున్న నీలం మధు

పటాన్‌చెరు, మార్చి 14, ప్రభాతవార్త:
న్యూఢిల్లీ బాబా ఖరక్‌సింగ్‌మార్గ్ కన్నాట్ ప్లేస్‌లోని మహాభారత కాలం నాటి ప్రాచీన హనుమాన్‌మందిరంలో దక్షిణంవైపు ఉన్న బాలహనుమాన్ విగ్రహం (బాల్యరూపం), దాని శిఖరంపై చంద్రవంకకు ప్రసిద్ధిచెందింది. ఇది హిందూ దేవాలయానికి అసాధారణ లక్షణం. ఇంత ప్రసిద్ధిచెందిన ప్రాచీన హనుమాన్ మందిరంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నీలం మధుముదిరాజ్ శనివారం తన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ బాల హనుమంతుణ్ణి దర్శించుకున్నారు. ఆ ఆంజనేయస్వామి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆనందంగా ఉండాలని నీలం మధు ఆకాంక్షించారు.

ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

పరీక్షాకేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ రజినీకుమారి

రామాయంపేట, మార్చి 14, ప్రభాతవార్త:
రామాయంపేట మండలంలో పదవతరగతి వార్షికపరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. శనివారం మండలవ్యాప్తంగా ఏర్పాటుచేసిన ఐదుకేంద్రాలలో జరిగిన తెలుగుపరీక్షకు 816మంది విద్యార్థినీవిద్యార్థులకుగాను పూర్తిస్థాయిలో హాజరుకావడంతో వందశాతంహాజరు నమోదు అయ్యింది. పరీక్షాకేంద్రాలవద్ద సమయానికిముందే విద్యార్థులు చేరుకోగా ఉపాధ్యాయులు పరీక్షాకేంద్రాల వద్ద పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీవిద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి కేంద్రాలకు పంపించారు. ఎస్ఐ బాలరాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించగా, కేంద్రాల వద్ద అధికారులు విద్యార్థులకు త్రాగునీటి వసతితోపాటు వైద్యసేవలు కల్పించారు.

పలు అభివృద్ధిపనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

భవననిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

శివంపేట, మార్చి 14, ప్రభాతవార్త:
బిఆర్ఎస్‌ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గూడూరు, తిమ్మాపూర్, మగ్దూంపూర్, ఎద్దుల్లాపూర్, బిజిలిపూర్ గ్రామాలలో సిసిరోడ్లు, మహిళాసమాఖ్య భవనాలకు అభివృద్ధి పనుల కార్యక్రమాలకు ఎమ్మెల్యే సునీతారెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి కల్లూరి హరికృష్ణ, మాజీ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రమణగౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కల్లూరి హనుమంతరావు, సర్పంచులు బేకరీ నరసయ్య, గుణంగారి రాజు, సోము, కృష్ణవేణి అశోక్, కుక్కల పెంటమ్మ, సీనియర్ నాయకులు, వార్డుసభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యోధుల త్యాగాలకు గుర్తింపు ఇవ్వాలి

–మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

అణభేరి విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకుల దృశ్యం

హుస్నాబాద్ రూరల్, మార్చి 14, ప్రభాతవార్త:
తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలకు తగిన గుర్తింపు ఇవ్వాలని, వారి స్మారకార్థం అమరుల స్మృతివనం ఏర్పాటుచేయాలని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని మహ్మదాపూర్ గ్రామంలో తెలంగాణ సాయుధపోరాట అమరవీరుల స్మారకస్థూపం వద్ద పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సమరయోధులు అణభేరి ప్రభాకర్‌రావు, సింగిరెడ్డి భూపతిరెడ్డితోపాటు రజాకార్ల తుపాకీ తూటాలకు బలైన మరికొందరు పోరాట యోధులను స్మరించారు. అనంతరం మహ్మదపూర్ గ్రామ మాజీసర్పంచి పిట్టల వెంకన్న 41వ వర్ధంతి సందర్భంగా ఆయన సమాధివద్ద కూడా పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సిపిఐ కార్యదర్శి పంజాల శ్రీనివాస్, నాయకులు జాగీర్ సత్యనారాయణ, మారుపాక అనిల్‌కుమార్, అందే స్వామి, సిద్దిపేట జిల్లా సిపిఐ సహాయకార్యదర్శి గడిపె మల్లేశ్, అశోక్‌తోపాటు తదితరులున్నారు. అంతకుముందు పట్టణంలోని అణభేరి సింగిరెడ్డి అమరులభవన్ వద్ద ఉన్న అణభేరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

గ్యాస్ సిలెండర్‌లను బ్లాక్‌మార్కెట్‌కు తరలిస్తే కఠినచర్యలు

–ఎస్ఐ శంకర్

గ్యాస్ గోదాంలో గ్యాస్ సిలెండర్‌లను పరిశీలిస్తున్న ఎస్ఐ శంకర్

అల్లాదుర్గం, మార్చి 14, ప్రభాతవార్త:
గృహ అవసరాలకు వినియోగించే ఎల్పీజి గ్యాస్ సిలెండర్‌లను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠినచర్యలు తప్పవని ఎస్ఐ శంకర్ హెచ్చరించారు. గ్యాస్‌కొరత మండలంలో లేదని, కృత్రిమ కొరత సృష్టించి, సిలెండర్‌లను బ్లాక్‌మార్కెట్‌కు తరలిస్తే చర్యలు తప్పవన్నారు. మండలంలో గ్యాస్‌కొరత లేదని, మండల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బుక్ చేసుకున్న వారు గతంలో లాగే సిలెండర్‌లను అందుకోవచ్చన్నారు. ప్రజలు తమ అవసరాలకు తగినంతగానే సిలెండర్‌లను ఉంచుకోవాలని ఎస్ఐ శంకర్ సూచించారు.

హోటళ్లలో తనిఖీలు... 10 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం...

అధికారులు స్వాధీనం చేసుకున్న గృహ వినియోగ గ్యాస్‌సిలిండర్లు

పెద్దశంకరంపేట, మార్చి 14, ప్రభాతవార్త:
మండలంలో హోటళ్లు, దాబాలలో శనివారం అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తహసీల్దార్ ప్రభుదాస్ ఎస్సై ప్రవీణ్‌రెడ్డితో కలిసి హోటళ్లలో, దాబాలలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అక్రమంగా వినియోగిస్తున్న గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. తనిఖీలలో భాగంగా పలు హోటళ్లు, దాబాలలో వాణిజ్య అవసరాలకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో మొత్తం 10డొమెస్టిక్ గ్యాస్‌సిలిండర్లను స్వాధీనంచేసుకుని సంబంధిత హోటల్ యజమానులకు హెచ్చరికలు జారీచేశారు. స్వాధీనం చేసుకున్న గ్యాస్ సిలిండర్లను పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రభుదాస్ మాట్లాడుతూ వాణిజ్య అవసరాలకు కమర్షియల్ గ్యాస్ సిలిండర్లనే ఉపయోగించాలని, డొమెస్టిక్ సిలిండర్లను అక్రమంగా వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నియోజకవర్గంలో జనసేనపార్టీని బలోపేతంచేద్దాం

జనసేన పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

సిద్దిపేట రూరల్, మార్చి 14, ప్రభాతవార్త:
సిద్దిపేట నియోజకవర్గంలో జనసేనపార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరం సైనికుల్లా పనిచేద్దామని నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మురార్‌కార్ సాయికుమార్ పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలో పార్టీ కార్యాలయంలో శనివారం జనసేనపార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. స్వలాభం లేకుండా పేదల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎపి డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ సారథ్యంలో కొనసాగుతున్న జనసేనపార్టీకి ప్రతి ఒక్కరం అండగా నిలుద్దామన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చుంచు నాగరాజు, అచ్చిన బాలరత్నం, బాకి కనకరాజు, బండిపల్లి కృష్ణగౌడ్, బట్టు కృష్ణ, హరీష్, మాధురి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మోయతుమ్మెదలోకి సాగునీరు విడుదల

నీటిని విడుదల చేసిన దృశ్యం

బెజ్జంకి, మార్చి 14, ప్రభాతవార్త:
మండల పరిధిలోని గాగిళ్లపూర్ గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగు పరిసర ప్రాంతాల రైతులు సాగు చేసిన పంటలు సాగు నీరందక పంటలు ఎండిపోయే దశకు చేరడంతో సర్పంచి ఎర్రల జానకి ప్రాజెక్టు డిఈ, ఎఈలకు సాగునీరు విడుదల చేయాలని విజ్ఞప్తిచేశారు. సర్పంచి విజ్ఞప్తికి స్పందించిన అధికారులు శనివారం శనిగరం ప్రాజెక్టు సాగు కాల్వ ద్వారా నీటిని విడుదలచేశారు. సాగునీటిని విడుదల చేసిన అధికారులకు సర్పంచి జానకి కృతజ్ఞతలు తెలిపారు.

రహదారి ఆక్రమణలు తొలగించండి

–చైర్మన్, కమిషనర్‌కు కురుమ సంఘం వినతి



కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న కురుమసంఘం నాయకులు

గుమ్మడిదల, మార్చి 14: ప్రభాతవార్త:
తాతముత్తాతల కాలంనుంచి పశువులను మేతకు తీసుకెళ్లేందుకు ఉపయోగిస్తున్న రహదారిని అక్రమంగా ఆక్రమించి మూసివేసిన ఘటనపై చర్యలు తీసుకోవాలని కురుమసంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ దశరథకు వినతిపత్రం అందజేశారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనంబర్లు 678, 679, 680, 681, 682, 683, 684, 694, 695, 696, 697, 698, 699లో ఉన్న భూమిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించినట్లు కురుమసంఘం సభ్యులు ఆరోపించారు. ఈ భూమిని ఆక్రమించడంతో పాటు గ్రామప్రజలు, పాడిరైతులు ఉపయోగించే రహదారిని కంచెవేసి మూసివేసినట్లు తెలిపారు. దీనివల్ల గ్రామప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ముఖ్యంగా పాడిరైతులు తమ పశువులను మేతకు తీసుకెళ్లడంలో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా ఈభూమి వెనుకభాగంలో ఉన్న